కాంగ్రెస్‌ను
ముస్లింలు
నమ్మడంలేదు

ఇది మహారాష్ట్రలో కాంగ్రెస్ ముస్లిం నేత మాట › 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 28.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+ 32 Pages SUNDAY Supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 304 ‖ వెల (Price) రూ.8.00

చవితి

ఆదివారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-35. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: చవితి ఉదయం 8-21 వరకు, తదుపరి పంచమి. నక్షత్రం: మూల తెల్లవారుజామున 4-48 వరకు. వర్జ్యం: రాత్రి 3-12 నుంచి తెల్లవారుజామున 4-49 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-59 నుంచి సాయంత్రం 6-34 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-52 నుంచి సాయంత్రం 5-43 వరకు. అమృతకాలం: రాత్రి 10-19 నుంచి రాత్రి 11-56 వరకు.





లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో శనివారం నాగర్‌కర్నూల్‌లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన రోడ్డుషోకు హాజరైన జనం; (ఇన్‌సెట్‌లో) కేసీఆర్‌తో పార్టీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్, పార్టీ నేత నాగం జనార్దన్‌రెడ్డి

# మేడిగడ్డను అట్లా వదిలేస్తే ఎట్లా?

## రేవంత్ సర్కారుకు ఘోష్ కమిషన్ చురక



- బరాజ్ రక్షణకు తక్షణ చర్యలు తీసుకోండి
- తక్షణం ఎన్డీఎస్ఏకు లేఖ రాయండి
- మధ్యంతర నివేదికను తెప్పించుకోండి
- అన్నారం, సుందిళ్లపైనా చర్యలు చేపట్టండి
- సాగునీటి కార్యదర్శికి ఘోష్ ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగుబాటుకు గురైన మేడిగడ్డ బరాజ్ బ్లాక్‌ను అలా వదిలేస్తే ఎలా? అని జ్యుడీషియల్ విచారణ కమిటీ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ అభిప్రాయపడినట్టు విశ్వసనీయంగా తెలిసింది. జూన్ నెలలోనే ప్రాణహితకు ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బరాజ్‌లో తదుపరి నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ మేరకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)కు లేఖ రాసి, తక్షణం చేపట్టాల్సిన మరమ్మతులు, చర్యలపై మధ్యంతర నివేదిక తెప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై కూడా నివేదిక తెప్పించుకోవాలని సూచించినట్టు తెలిసింది. మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాక్‌లో మూడు పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై ఎన్డీఎస్ఏ కమిటీ పలు దఫాలుగా క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. ఈ కమిటీ నివేదిక సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల గడువు ఇచ్చింది. అయితే, జూన్‌లోనే వరదలు వచ్చే అవకాశం ఉండటంతో బరాజ్‌కు మరింత నష్టం

> *మేడిగడ్డ బరాజ్‌కు మరింత నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆది నుంచీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు జస్టిస్ పినాకి చంద్రఘోష్ కూడా అదే తరహాలో నీటి పారుదల శాఖను ఆదేశించడం గమనార్హం.*

జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నిపుణులు గతంలోనే సూచించారు. నీటిపారుదల శాఖ ఇంజినీర్లు సైతం తక్షణ చర్యలపై ఎన్డీఎస్ఏకు నివేదిక కూడా ఇచ్చారు. కానీ, ఎన్డీఎస్ఏ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక అందలేదు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం కూడా 'ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చే వరకు వేచిచూద్దాం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నది. దీంతో మధ్యంతర నివేదిక కోసం ఎన్డీఎస్ఏపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం లేదనే విమర్శలొస్తున్నాయి. రెండు, మూడు › 10వ పేజీలో

# ఎందుకెయ్యాలె బీజేపీకి ఓటు?

- పనికిరాని నినాదాలు ఇచ్చినందుకా?
- ఒక్క హామీ కూడా నెరవేర్చనందుకా?
- మనకు మెడికల్ కాలేజీ ఇవ్వనందుకా?
- విభజన హామీలు అమలు చేయనందుకా?
- మోటర్లకు మీటర్లు పెట్టమన్నందుకా?

## మన కోసం తన్లాడే నేను కావాల్నా?.. గాయిగత్తర మోదీ కావాల్నా?

- అక్కరకు రాని సుట్టం బీజేపీతో ఫాయిదా లేదు .. పాలమూరుకు మోదీ 25 పైసలు కూడా ఇయ్యలే
- బీజేపీ, కాంగ్రెస్‌కు ముస్లింలు బుద్ధి చెప్పాలె.. ఆ 2 పార్టీలకు కర్రుకాల్చి వాతపెట్టే సమయమొచ్చింది
- రైతుబంధు రేవంత్ అబ్బ జాగీరా?.. ఐదేకరాలకే ఇస్తవా?.. నాగర్‌కర్నూల్ బస్సు యాత్రలో కేసీఆర్
- ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ వల్లే తెలంగాణ గురుకులాలకు ఖ్యాతి వచ్చిందని ప్రశంసలు › 2

*రాష్ట్రంలో చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట కిందట శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయింది. ప్రతిరోజూ సీఎం, డిప్యూటీ సీఎం కరెంట్ పోవటం లేదని ఊదరగొడుతున్నారు. కాంగ్రెస్ పాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది?* -కేసీఆర్ ట్వీట్

# మరో రైతు ఆత్మహత్య



కొరు కొప్పుల సత్తయ్య (ఫైల్)

బెజ్జంకి, ఏప్రిల్ 27: నీళ్లు లేక పంట పండక.. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక సిద్దిపేట జిల్లాలో మరో రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జంకి మండలం కల్లెపల్లి గ్రామానికి చెందిన రైతు కొరుకొప్పుల సత్తయ్య (50) 19 గుంటల్లో వరి పంట వేయగా నీళ్లలేక పంట › 3వ పేజీలో

# చనిపోయింది 18 మందే!



**మా ఇంట్ల బోరు కూడా ఎండిపోయింది** › 7

## రైతు బీమా అందుకున్నది అంతమందే: రేవంత్

మళ్లీ జిల్లాల పునర్విభజనకు జ్యుడీషియల్ కమిషన్

రాష్ట్రంలో విద్యుత్తు కొరత లేదు.. మీడియాతో సీఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 18 మంది రైతులు మాత్రమే చనిపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతుబీమాకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం ఈ లెక్క తేలిందని చెప్పారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. చనిపోయిన రైతులకు సంబంధించిన బీఆర్‌ఎస్ పార్టీ › 7వ పేజీలో

## ఆదాయం పెంచుకొని రుణమాఫీ చేస్తం

- మొత్తం దోపిడీ చేయకుండా ఉంటే రుణమాఫీ సాధ్యమే!
- పన్నులు పెంచుకోవడం, దుబారా తగ్గించడం అవసరం › 7
- జూబ్లీహిల్స్ పెద్దమ్మ సాక్షిగా ఆగస్టు 15లోగా రుణమాఫీ: సీఎం



బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పూలమాల వేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

# కాంగ్రెస్ ఖతమైనట్టే

- ఆగస్టు 15న మోసం పార్ట్-2.. రేవంత్‌రెడ్డి ఉద్దెర కథలు ప్రజలు నమ్మరు
- ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ సహకారం.. కమలం పార్టీకి 220 సీట్లు దాటవు
- కేసీఆర్‌ను ప్రజలు తలచుకోని రోజు లేదు.. చిట్‌చాట్‌లో కేటీఆర్ › 10

# ఇప్పుడు ఎలక్షన్ పెట్టుర్రి మళ్ల కేసీఆరే అస్తడు!

**ఇది ఐలవ్వ మాట**

- మీరు అనవసరంగ ఐదేండ్ల టైం పెట్టిండ్రు
- మిషన్ల గురించి తెల్వక మోసపోయినం
- నాకు మీ కరపత్రం ఎందుకు సారూ..
- మా ఇంట్లనే కేసీఆర్ ఫొటో ఉన్నది



ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మార్కెట్ యార్డులో శనివారం ఐలవ్వతో మాట్లాడుతున్న మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి › 7

# సర్కారును కూల్చేందుకు కోమటిరెడ్డి కుట్ర!

- 22 మంది ఎమ్మెల్యేలతో వస్తా.. కేసీఆర్‌తో మాట్లాడమన్నడు
- ప్రజల్లో నమ్మకం లేని వ్యక్తి.. ఆయన మాటలు ఎవరు నమ్ముతరు?
- అందుకే ఈ విషయం కేసీఆర్‌కు, కేటీఆర్‌కు చెప్పలేదు › 3
- హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సంచలన ఆరోపణలు







